ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వందేమాతరం గీత రచనకు 151 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశభక్తిని, నేషన్ ఫస్ట్ అనే భావనను ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.

2. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో జరిగే 10వ దీపోత్సవ వేడుకలలో పాల్గొంటారు.

3. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ నివారణ, ముందస్తు స్క్రీనింగ్, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా ప్రజలకు పిలుపునిచ్చారు.

4. భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య వెల్లింగ్టన్ లో జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు 134 పగుగులకు ఆలౌటైంది.

PREZ- VANDEMATARAM

జాతీయ గీతం వందేమాతరం రచించి 151 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఈ గీతం ధైర్యం, ఐక్యత, సంకల్పానికి ఒక శక్తివంతమైన నినాదంగా నిలిచిందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. నేటికీ వందేమాతరం జాతీయ గుర్తింపునకు, ఆత్మగౌరవానికి, మాతృభూమిపై భక్తికి ప్రతీకగా నిలుస్తోందని రాష్ట్రపతి చెప్పారు. నేషన్ ఫస్ట్ భావనను ప్రతి ఒక్కరు

అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రక గీతం దేశ ప్రజలందరిలోనూ ఎప్పటికీ దేశభక్తి భావాలను పెంపొందిస్తూనే ఉంటుందని ముర్ము అభిప్రాయపడ్డారు.

NSD

AYODHYA-DEEPOTSAV

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో జరిగే 10వ దీపోత్సవ వేడుకలలో పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీ రామ జన్మభూమి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీరాముడి పట్టాభిషేక వేడుకలో పాల్గొంటారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పవిత్ర నగరంలో 30 లక్షలకు పైగా మట్టి ప్రమిదలతో దీపోత్సవాన్ని నిర్వహించనున్నారు గవర్నర్ ఆనందిబెన్ పటేల్, వివిధ దేశాల రాయబారులు, ఇతర ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఈ ఏడాది వేడుకల్లో భాగంగా భారత్, విదేశాల నుండి సుమారు 2,500 మంది కళాకారులు 12 వేదికలపై రామలీల , విభిన్న సాంస్కృతిక ప్రదర్శనలను ఇస్తారు. దక్షిణ ఆఫ్రికా, శ్రీలంక, నేపాల్, లావోస్, థాయ్‌లాండ్ దేశాలకు చెందిన కళాకారులు రామాయణ ఘట్టాలను ప్రదర్శించనున్నారు. రామకథా పార్కులో అయోధ్య 500 ఏళ్ల చారిత్రక ప్రస్థానంపై ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

NSD

SIKKIM RAJNATH SINGH

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత్-చైనా సరిహద్దులో సైనికులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకోవడానికి రేపు సిక్కింలో పర్యటించనున్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు నివాళులర్పించేందుకు నాథులా సమీపంలోని షెరతాంగ్ యుద్ధ స్మారకాన్ని సందర్శించనున్నారు. అనంతరం ఆ ప్రాంతంలో మోహరించిన రక్షణ సిబ్బందితో ముచ్చటించి, వారి ధైర్యసాహసాలను అభినందిస్తారు. సరిహద్దుల్లో కఠిన పరిస్థితుల్లో విధి నిర్వహిస్తున్న సైనికులకు పండుగ శుభాకాంక్షలు తెలిపి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటారు.

NSD

VAISHNAW-AI

భారతదేశాన్ని కృత్రిమ మేధస్సు రంగంలో ప్రపంచానికి అప్లికేషన్ రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, విద్యతో సహా కీలక రంగాలలో కృత్రిమ మేధస్సు వినియోగాన్ని విస్తరించే దిశగా దేశం కృషి చేస్తోందని చెప్పారు. ఏఐ ఆధారిత అప్లికేషన్ల అభివృద్ధిలో భారతీయ పరిశ్రమలు గణనీయమైన పురోగతి సాధిస్తున్నాయని పేర్కొన్నారు.

BYTE – ASHWINI VAISHNAW

టెక్నాలజీ స్టాక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న క్షీణతపై స్పందిస్తూ, ఏఐ పరిశ్రమ వేగవంతమైన మార్పులు, అనిశ్చితిని ఎదుర్కొంటోందని అన్నారు. వివిధ రంగాలలో ఏఐ వినియోగాన్ని విస్తరించడంపై భారత్ దృష్టి పెట్టిందని తెలిపారు. సెంకాన్ 2.0 వెబ్ అప్లికేషన్ పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. సెమీకండక్టర్ పరిశ్రమలో స్వదేశీ జీపీయూ చిప్ తయారీకి రోడ్‌మ్యాప్ సిద్ధమవుతోందని మంత్రి చెప్పారు.

NSD

NADDA-CANCER DAY

జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ నివారణ, ముందస్తు స్క్రీనింగ్ , ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా ప్రజలకు పిలుపునిచ్చారు. క్యాన్సర్‌పై పోరులో అవగాహన , స్క్రీనింగ్ సౌకర్యాలు అత్యంత కీలకమని సోషల్ మీడియా పోస్టులో చెప్పారు. నోరు, రొమ్ము ,గర్భాశయ క్యాన్సర్లతో సహా సాధారణ క్యాన్సర్లకు సిఫారసు చేసిన విధంగా స్క్రీనింగ్ చేయించుకోవాలని ప్రజలను కోరారు. పొగాకు, మద్యపానానికి దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని, అసాధారణమైన లక్షణాలు కనిపిస్తే వైద్య సలహా తీసుకోవాలని సూచించారు. క్యాన్సర్ స్క్రీనింగ్‌కు సంబంధించిన సమాచారం కోసం తమ సమీపంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లేదా ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలన్నారు.

NSD

REDDY-MINING

భారతదేశంలో ఉక్కు ఉత్పత్తిని 2030 నాటికి 300 మిలియన్ టన్నులకు, 2047 నాటికి 500 మిలియన్ టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. గోవాలో జరిగిన రెండు రోజుల గనుల మంత్రుల నాలుగో సదస్సు ముగింపు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉక్కు, సిమెంట్ లభ్యత పెరిగితే ఇళ్ల ధరలు అందుబాటులోకి వస్తాయని, పేదల స్వగృహ కల నెరవేరుతుందని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం ఏటా సుమారు 168 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తోందని చెప్పారు. పాత మైనింగ్ డంప్‌ల నుంచి ఇనుప ఖనిజాన్ని వెలికితీయవచ్చని సూచించారు.

ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి గురించి మాట్లాడుతూ... స్వాతంత్ర్యం తర్వాత తొలిసారిగా దేశంలో ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని తెలిపారు. భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారుగా, ఉందని, దేశంలో ఐదో అతిపెద్ద బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. మైనింగ్ రంగం ద్వారా సుమారు 30 లక్షల మందికి ఉపాధి లభిస్తోందని, దేశ విద్యుత్ ఉత్పత్తిలో 73 నుంచి 74 శాతం వరకు థర్మల్ బొగ్గుపైనే ఆధారపడి ఉందని మంత్రి అన్నారు.

NSD

PM-JAY ,ABDM

నేషనల్ హెల్త్ అథారిటీ, ఆయుష్మాన్ భారత్ PM-JAY ,ABDM పథకాల పురోగతిపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కోల్‌కతాలో రెండు రోజుల పాటు జాతీయ సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. లబ్ధిదారుల కవరేజీని విస్తరించడం, ఆరోగ్య సేవలందించే విధానాన్ని మెరుగుపరచడం, ఆర్థిక రక్షణను బలోపేతం చేయడం , డిజిటల్ ఆరోగ్య సేవలను వేగవంతం చేయడంపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి సారించింది. కోల్‌కతాలో నిన్న ముగిసిన రెండు రోజుల జాతీయ సమీక్షా సమావేశానికి వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ రెండు పథకాల అమలు తీరును అంచనా వేయడంతో పాటు, తదుపరి దశ అమలులో చేపట్టాల్సిన ప్రాధాన్యతాంశాలపై వారు చర్చించారు. దేశవ్యాప్తంగా ప్రజలకు మరింత

మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను సులభంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ప్రణాళికలు రూపొందించారు.

NSD

CBSE-DATESHEET

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ - 2027 సంవత్సరానికి సంబంధించి 10, 12 తరగతుల పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 16వ తేదీ నుంచి ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతాయి. 10వ తరగతి పరీక్షలు మార్చి 9 వ తేదీతో ముగియనుండగా, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 9 వ తేదీ వరకు కొనసాగుతాయి. ఈ పరీక్షలకు 10వ తరగతి నుంచి 26 లక్షలకు పైగా, 12వ తరగతి నుంచి 19 లక్షలకు పైగా విద్యార్థులు హాజరుకానున్నారు. విద్యార్థులు పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ cbse.gov.in ని సందర్శించవచ్చు.

NSD

REV INDIA-HORIZON EUROPE TALKS

భారత్ , యూరోపియన్ యూనియన్ 'హోరైజన్ యూరోప్' రీసెర్చ్ ఫండింగ్ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యంపై చర్చలను ముగించాయి. 93.5 బిలియన్ యూరోల ఈ ప్రణాళిక ద్వారా భారతీయ పరిశోధకులు, సంస్థలు నేరుగా నిధులు పొంది, అంతర్జాతీయ ప్రాజెక్టులకు నాయకత్వం వహించడానికి అర్హత శదీస్తాయి.

ఇరు దేశాలు ఈ ఒప్పందంపై సంతకాలు చేసి ఆమోదించిన తర్వాత, ఇది వచ్చే ఏడాది జనవరి నుండి అమల్లోకి వస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందంఆరోగ్య సంరక్షణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీ, అంతరిక్షం, వాతావరణం, ఇంధనం, పారిశ్రామిక అభివృద్ధి వంటి కీలక రంగాలను కవర్ చేస్తుందని. భారత్-ఈయూ సంబంధాలలో సహకారాన్ని బలోపేతం చేస్తుందని యూరోపియన్ కమిషన్ పేర్కొంది. ప్రస్తుతం ఇందులో బ్రిటన్, కెనడా, జపాన్, దక్షిణ కొరియా, స్విట్జర్లాండ్ వంటి 23 దేశాలు ఉన్నాయి.

NSD

RIJIJU - AL RAHMAH MOSQUE

మంత్రి కిరణ్ రిజిజు సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఉన్న చారిత్రాత్మక అల్ రహమా మసీదును సందర్శించారు. ఈ మసీదు ఆధ్యాత్మిక ప్రాముఖ్యతకు, వాస్తుశిల్ప సౌందర్యానికి, సౌదీ అరేబియా ఇస్లామిక్ వారసత్వానికి అద్భుతమైన ప్రతీక అని అభివర్ణించారు. 2027వ సంవత్సరపు 6వ హజ్ సమావేశానికి హాజరై, సౌదీ అరేబియాతో ద్వైపాక్షిక హజ్ ఒప్పందంపై సంతకం చేయడానికి మంత్రి రిజిజు నిన్న జెడ్డా చేరుకున్నారు. 2027లో భారతీయ యాత్రికుల హజ్ యాత్ర సురక్షితంగా, సౌకర్యవంతంగా జరిగేలా ఏర్పాట్లను పరిశీలిస్తారు. అంతకుముందు, సౌదీ అరేబియాలో భారత రాయబారి విపుల్, హజ్ ఏర్పాట్లను సమీక్షించడానికి, రెండు దేశాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడానికి సీనియర్ సౌదీ అధికారులను కలిశారు.

NSD

IMD - EVE

ఈరోజు కేరళ, మాహె, తమిళనాడు, పుదుచ్చేరి,కారైకాల్ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహె, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలో సోమవారం వరకు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎమ్‌డి పేర్కొంది.

NSD

MEN'S CRICKET

పురుషుల క్రికెట్‌లో, ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా వెల్లింగ్టన్‌లో భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండ్ మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు 41 ఓవర్లలో 134 పగుగులకు ఆలౌటైంది. వర్షం కారణంగా మ్యాచ్ ను 47 ఓవర్లకు కుదించారు.

NSD

TAPAN DP-I 07.11.2026

PREZ- VANDEMATARAM

President Droupadi Murmu today extended her greetings on the completion of 151 years since the composition of the national song, Vande Mataram. In a social media post, President Murmu underscored that during the freedom movement, Vande Mataram served as a rallying cry of courage, unity and resolve for patriots. She emphasised that even today, Vande Mataram continues to symbolise national identity, self-respect and devotion to the motherland. The President also urged citizens to embrace the spirit of 'Nation First' reflected in Vande Mataram and channel its ideals towards strengthening the nation and contributing to its progress.

<><><> VISHNU/1039 HRS

SWATI::ANJALI MP-I 07-11-2026
V/C-AYODHYA-DEEPOTSAV
[V/C - SUSHIL]

A ceremonial procession will be taken out from Saket Mahavidyalaya at 10 AM, which will be flagged off by Uttar Pradesh Tourism Minister Jaiveer Singh. More than 30 lakh earthen lamps have been laid at Ram Ki Paidi, the main venue of the celebrations, with the help of over 35,000 volunteers. The counting of the lamps was completed yesterday, and the process of filling them with oil and placing wicks will begin this morning. Vice-President C. P. Radhakrishnan will attend the celebrations as the chief guest. Governor Anandiben Patel, ambassadors from several countries and other distinguished guests will also be present.
SUSHIL CHANDRA TIWARI AAKASHVANI NEWS LUCKNOW

SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0554

TAPAN :: MADHVI DP-I 06-11-2026
SIKKIM RAJNATH SINGH

Defence Minister Rajnath Singh will visit Sikkim tomorrow to celebrate Diwali with the troops deployed along the India-China border. Mr. Singh will visit Sherathang War Memorial near Nathula to pay homage to the brave soldiers who laid down their lives in the service of the nation. Later, he will interact with the defence personnel deployed in the area.

MANAS/ GANGTOK/ MAIL/ 1030 HRS

SWATI MP-II 07-11-2026

VAISHNAW-AI

Electronics and Information Technology Minister Ashwini Vaishnaw has said, India remains focused on becoming the artificial intelligence (AI) "application capital" of the world. Speaking to the media in New Delhi yesterday, Mr. Vaishnaw said the country is working towards expanding the use of Artificial Intelligence across key sectors, including agriculture, healthcare and education. He added that Indian industries are making significant progress in developing AI-based applications.

Responding to questions on the recent global fall in technology stocks amid concerns over the future of AI investments, Mr. Vaishnaw said the AI industry is undergoing a period of rapid change and uncertainty. He said India is focusing on expanding the use of AI across various sectors and developing applications that can bring large-scale transformation.

The Minister was speaking on the sidelines of the launch of the Semicon 2.0 Web Application Portal. He said the portal has been designed to accept only complete applications, ensuring participation by serious players in the semiconductor industry. Mr. Vaishnaw also said that the roadmap for developing an indigenous Graphics Processing Unit (GPU) chip is being finalised. He added that the government will begin accepting applications under the second, third and fourth pillars of the semiconductor programme, giving further impetus to India's semiconductor and electronics manufacturing ecosystem.

<><><><>**PTI/ANI/0458**

TAPAN DP-I 07.11.2026

NADDA-CANCER DAY

Union Health and Family Welfare Minister Jagat Prakash Nadda has

called upon people to raise awareness about cancer prevention, recognise early warning signs and promote timely screening and treatment on the occasion of National Cancer Awareness Day today. In a social media post, Mr Nadda underlined that awareness and access to screening remain vital in the fight against cancer. He urged people to undergo screening for common cancers, including oral, breast and cervical cancers, as recommended. He further advised the citizens to avoid tobacco and alcohol, exercise regularly, maintain a healthy diet and seek medical advice in case of unusual or persistent symptoms. The Minister also encouraged everyone to visit their nearest Ayushman Arogya Mandir or health facility for information on cancer screening.

<><>NARGIS/VISHNU/1059 hrs

SWATI MP-I 07-11-2026

REDDY-MINING

Coal and Mines Minister G. Kishan Reddy has said, India is targeting steel production of 300 million tonnes by 2030 and 500 million tonnes by 2047. He said the government is focusing on increasing iron ore production to meet growing demand and make steel more affordable. Addressing a press conference after the conclusion of the two-day Fourth Conference of Mining Ministers in Goa, Mr. Reddy said, the government is taking steps to strengthen the mining sector through expanded exploration, increased mineral production and greater transparency. He said India currently produces around 168 million tonnes of steel annually. The Minister emphasised that increasing the availability of steel and cement would also help make housing more affordable and fulfil the dream of homeownership for people across income groups. Mr. Reddy stressed the need to make better use of existing mining dumps, pointing out that significant quantities of iron ore could still be recovered from previously extracted material.

Highlighting the growing importance of critical minerals, he said competition among major economies for access to mineral resources has intensified, making exploration and mining activities increasingly important. On coal production, the Minister said India has achieved a major milestone by producing one billion tonnes of coal for the first time since Independence. He noted that India is the world's second-largest producer and consumer of coal and has the fifth-largest coal reserves. He added that the mining sector provides employment to around 30 lakh people, while nearly 73 to 74 per

cent of the country's electricity generation is based on thermal coal.

Emphasising transparency in mining operations, Mr. Reddy said the government is encouraging the use of technology to improve efficiency, safety and accountability in the sector. The Minister appreciated Goa's use of technology in mining operations, including exploration, transportation, quality control and safety, and urged other states to adopt similar practices.

The two-day conference brought together representatives from several states, including Telangana, West Bengal, Karnataka, Rajasthan, Uttar Pradesh, Andhra Pradesh and Kerala, to discuss challenges, opportunities and strategies for accelerating growth in India's mining sector.

<><><><>**ANI/0606**

SWATI MP-I 07.11.2026

CBSE-DATESHEET

The Central Board of Secondary Education (CBSE) has released the date sheet for the Class 10th and Class 12th board examinations 2027. The examinations for both classes will begin on the 16th of February next year, with papers commencing at 10:30 AM. According to the official timetable, the Class 10 examinations will conclude on the 9th of March, while the Class 12 examinations will continue until the 9th of April. As per the notification, Class 10 students will appear in examinations for 83 subjects, while Class 12 students will take examinations in 121 subjects.

The Board said the date sheet was prepared after carefully considering more than 40 thousand subject combinations to ensure that students do not face any clash between examinations of the subjects they have opted for. Earlier, the Board had also announced the schedule for practical examinations and internal assessments for the 2026-27 academic session.

For schools across India and abroad, practical examinations and internal assessments for Classes 10th and 12th will be conducted from the 1st of January to the 13th of February next year. However, for winter-bound schools, practical examinations will be held earlier, from the 9th of November to the 19th of December this year. More than 26.5 lakh students are expected to appear for the Class 10 board examinations, while over 19.8 lakh students will take the Class 12 examinations. Notably, the CBSE has released the date sheet 101 days ahead of the commencement of the board examinations. Students can access the detailed timetable on the Board's official website, cbse.gov.in.

<><><><>**CB/ARZOO/SUPARNA/0354 HRS**

SWATI MP-I 07-11-2026

INDIA-HORIZON EUROPE TALKS

India and the European Union have successfully concluded negotiations on New Delhi's association with Horizon Europe, the bloc's 93.5-billion-euro flagship research and innovation funding programme. Under the arrangement, Indian researchers, businesses and research organisations will be eligible to receive direct funding from Horizon Europe and lead international collaborative research projects under its second pillar, which focuses on global challenges and European industrial competitiveness. Once signed and ratified by both sides, the agreement is expected to come into effect in January next year.

The programme covers key areas such as healthcare, artificial intelligence, digital technology, space, climate, energy and industrial development.

The European Commission said the agreement marks a significant milestone in India-EU relations and will strengthen scientific cooperation, create new research opportunities and deepen their strategic partnership. Welcoming the development, EU Commissioner for Startups, Research and Innovation, Ekaterina Zaharieva, said the agreement would open new opportunities for businesses, researchers and innovators on both sides to work together in developing future technologies.

Horizon Europe currently includes 23 associated non-EU countries, ranging from the United Kingdom, Canada, and Japan to South Korea and Switzerland.

The association will enable Indian institutions to receive grants directly from the European Commission and allow Indian scientists to lead and coordinate major international research projects, on terms similar to those available to organisations in EU member states, in the covered areas.

The agreement is expected to give a fresh impetus to India-EU scientific and technological cooperation and strengthen collaboration in emerging technologies and innovation.

<><><><>**ANI/0520**

TAPAN DP-I 07.11.2026

RIJIJU - AL RAHMAH MOSQUE

Union Minister Kiren Rijiju visited the historic Al Rahmah Mosque, popularly known as the Floating Mosque, in Jeddah, Saudi Arabia. He

described the mosque as a remarkable symbol of spiritual significance, architectural beauty and Saudi Arabia's rich Islamic heritage.

Minister Rijiju arrived in Jeddah yesterday, to attend the 6th Haj Conference and Exhibition 2027 and participate in signing the bilateral Haj agreement with Saudi Arabia. He will also review preparations to ensure a safe, smooth and comfortable Haj journey for Indian pilgrims in 2027. Earlier, India's Ambassador to Saudi Arabia, Vipul, met senior Saudi officials to review Haj preparations and strengthen coordination between the two countries. The Ambassador also inspected Jeddah's Haj Terminal and Haramain High Speed Railway Station, which are key facilities for the movement of over lakhs of Indian pilgrims travelling through the Haj Committee of India.

SUDHIR/IANS/1122 HRS

TAPAN DP-I 07.11.2026

REV. MENS' CRICKET DAY

In men's cricket, India dominated the first innings of second ODI against New Zealand in Wellington, bowling out the hosts for just 134 runs in 41 overs. Gurnoor Brar led the bowling attack with an impressive four-wicket haul, while Auqib Nabi and Axar Patel claimed two wickets each.

Earlier, Indian skipper Shubman Gill won the toss and elected to bowl first, making the most of the overcast conditions. New Zealand struggled to build partnerships, although Daryl Mitchell's half-century and Mitchell Santner's 31 runs provided some resistance in the middle order.

The match was reduced to 47 overs per side due to rain, with India needing 135 runs for victory. India entered the contest with a 1-0 lead after winning the rain-affected first ODI by five wickets, with Virat Kohli starring with a knock of 74.

SUDHIR/NET/1157 HRS